## క్లుప్తంగా

### నివాళి



నివాళి అర్పిస్తున్న కుమారస్వామి రెడ్డి

నింద్ర: మండల కేంద్రమైన నింద్ర దళితవాడకు చెందిన గోవిందయ్య భార్య నందిని అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మంత్రి రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, సర్పంచ్ బాబురెడ్డి, మండల కన్వీనర్ వేణురాజు, నాయకులు శివయ్య, సుబ్రమణ్యంయాదవ్, దామోదరం, చార్లీ, రాము, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### మునికృష్ణమ నాయుడి సేవలు ఎనలేనివి

కార్వేటినగరం: మునికృష్ణమ నాయుడు సేవలు ఎనలేనివని కోఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ వహిద అన్నారు. మంగళవారం డీసీసీ బ్యాంకులో సూపర్‌వైజరుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన మునికృష్ణమ నాయుడు దంపతులను బ్యాంకు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మునికృష్ణమ నాయుడు ఆదర్శమన్నారు. ఖాతాదారులకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందించిన ఆయన త్వరగా పదవీ విరమణ పొందడం బాధాకరమన్నారు. అనంతరం పలువురు బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ మునికృష్ణమ నాయుడు సేవలను కొనియాడారు. ఈ క్రమంలో భాగంగా వారి దంపతులను శాలువలు కప్పి గజమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఢిల్లీబాబు, సిబ్బంది యమున, దేవేంద్ర, వెంకటరమణ, సాయిప్రతాప్ పాల్గొన్నారు.

### జగనన్న సైనికురాలిని గెలిపించండి



ఓట్లు అభ్యర్థిస్తున్న మహిళా నేత లక్ష్మి

పుత్తూరు: జగనన్న సైనికురాలిగా విధులు నిర్వర్తిస్తున్న మంత్రి రోజమ్మను నగరి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె వదిన లక్ష్మీ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మున్సిపాలిటీ 8వ వార్డులో వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో మంత్రి రోజమ్మ పుత్తూరులో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, జరుగుతున్న అభివృద్ధి మరింత వేగం పుంజుకోవాలన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు. సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రతి కుటుంబం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు హేమలత, రాజేశ్వరి, రాధ, వనిత, భానుమతి, రాధ, జయలక్ష్మి, జ్యోతి, ఏకాంబరం, షకీలా, లత, నాయకులు లారీమోహన్, మనోహర్‌రెడ్డి, వెంకటేశన్‌రెడ్డి, మునిరత్నం, జయబాబు తదితరులు పాల్గొన్నారు.

### వేడుకగా స్నపన తిరుమంజనం



పుర వీధుల్లో దర్శనమిస్తున్న రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలుడు

కార్వేటినగరం: కార్వేటినగరంలో ప్రసిద్ధి చెందిన శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో వసంతోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన, కొలువు తదితర నిత్యకైంకర్యాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. వసంతోత్సవం సందర్భంగా రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివార్లను వసంతమండపం వద్దకు వేంచేసి మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు వేదపండితులు ఉభయ దేవేరులతోపాటు శ్రీవేణుగోపాల స్వామివారిని పాలు, పెరుగు, చందనం, పసుపు, తేనె, నారికేళి, సుగంధ జలాలతో అత్యంత వైభవంగా స్నపన తిరుమంజనం జరిపించారు. సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల మధ్య వేద పండితులు వేద మంత్రాలతో స్వామివార్లకు ఆస్థానం నిర్వహించారు. అనంతరం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలుని పట్టువస్త్ర సుగంధ భరిత పుష్పాలు విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి మేళతాళాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు, భక్తులు స్వామివారికి ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేష్‌బాబు, ఆలయ అధికారి సురేష్‌కుమార్, అర్చకులు గోపాలాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నకే ప్రజల ఆశీర్వాదం

- నేను చేసిన అభివృద్ధిని చూసి నా కుమార్తెను గెలిపించండి
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి



కొల్లాగుంటలో డిప్యూటీ సీఎం నారాయణస్వామికి గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

కార్వేటినగరం: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న హయాంలోనే అభివృద్ధి జరిగిందని, సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని, దీంతో ప్రజలు జగనన్నను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొల్లాగుంట పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కోట్లాది కుటుంబాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేశారన్న సంగతి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఏ కూటమి తొలగించలేదన్నారు. రాష్ట్రాన్ని 14 ఏళ్లు పరిపాలించానని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు కూటమిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా లభించిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చాడంటే, తప్పకుండా నెరవేర్చుతారనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే ఓటు వేయండని కోరుతున్న దమ్మున్న నాయకుడు జగనన్న మాత్రమేనని అన్నారు. ఐదేళ్ల పాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు. గతంలో ఓట్ల కోసం ఇష్టం వచ్చిన హామీలు ఇచ్చి ఆ తరువాత విస్మరించిన ఘనత చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందని, ఇంటి వద్దకు పింఛన్లు అందకుండా చేసిన ఘనుడు కూడా అతడే అని దుయ్యబట్టారు. అదే బాటలో జీడీనెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ ఉంటున్నారని, నియోజకవర్గంలో ఏ గ్రామాల్లో ఏ సమస్య ఉందో తెలియదు కానీ, రాత్రికి రాత్రే గ్రామాలకు వెళ్లి వందో రెండు వందలో ఇచ్చి మభ్యపెడుతున్నారని అన్నారు. చెన్నైలో ఆడబిడ్డల పిండాలను అడ్డుపెట్టుకుని వేల కోట్లు దండుకుంటున్న థామస్‌కు అభివృద్ధి అంటే ఏంటో తెలియదని విమర్శించారు.

**అభివృద్ధిని చూసి ఓటు వేయండి**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కొల్లాగుంట గ్రామ పంచాయతీకి చేసిన అభివృద్ధిని చూసి కృపాలక్ష్మికి ఓటు వేయాలని స్థానిక నాయకులు కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.18 కోట్లు వెచ్చించి కొల్లాగుంట పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దానని గుర్తు చేశారు.

**గజమాలలతో ఘన స్వాగతాలు**

కొల్లాగుంట పంచాయతీకి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. అలాగే మహిళలు ఇంటింటా మంగళహారతులు పట్టి, పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి నోట, ప్రతి ఇంటా జగనన్న, జగనన్న అంటూ గుండెల్లో పెట్టుకుని కులదైవంలా కొలుస్తున్నారని, ఈ అభిమానమే ఎన్నికల్లో విజయానికి నాంది అని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, సర్పంచ్ దివ్య, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర మొదలియార్ సంఘం డైరెక్టర్ సుగుణమ్మ, మాజీ సర్పంచ్ మునికృష్ణ,సుబ్రమణ్యం ,ఆర్.బాపూజీ ,నందగోపాల్, కే.రూపనాథన్, మోహన్, రవి, లవకుమార్, గాం. దీ, గోవిందన్, అశోక్, ఎంజీ లవకుమార్, అయ్యప్ప, చిన్నబ్బ, మురగయ్య, శ్యామ్, సుబ్రమణ్యం, గోపి, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.





కృపాలక్ష్మిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రి నారాయణస్వామికి మంగళ హారతులు పడుతున్న మహిళలు

## కృపాలక్ష్మి గెలుపే లక్ష్యంగా పని చేద్దాం



కేపీ అగ్రహారంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ లత

కార్వేటినగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని ఎంపీపీ లత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేపీ అగ్రహారం, బీసీ కాలనీ, జాండ్లపేట, గ్రామాల్లో సర్పంచ్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మన గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధికి మన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. 75 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఘనత నారాయణస్వామికే దక్కుతుందన్నారు. నిస్వార్థంగా సేవలు అందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన మంత్రి కుమార్తె కృపాలక్ష్మిని వచ్చే ఎన్నికల్లో ఆదరించి అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ క్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి అవ్వతాతలను పలకరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ మండల కన్వీనర్ ధనుంజయవర్మ, సీనియర్ నాయకుడు చిన్నబ్బ మందడి, భాస్కర్‌రెడ్డి, ఆరుముగం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా సంక్షేమం.. జగనన్నతోనే సాధ్యం



ఓటర్లను అభ్యర్థిస్తున్న నాయకులు

పాలసముద్రం: నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా వివిధ సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేయడంతో పాటు ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్ తెలిపారు. మంగళవారం సర్పంచ్ జీవిత, ఎంపీటీసీ కుప్పమ్మ, మాజీ సర్పంచ్ షణ్ముగరెడ్డి పార్టీ కార్యకర్తలతో కలసి తిరుమలరాజుపురం పంచాయతీలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అయ్యప్ప, మహేష్‌బాబు, ఎంపీటీసీ గోవిందరాజ్, వాసురాజు, నరసరాజు, చంద్రశేఖర్‌రాజు, మురుగేష్, కుట్టి, ప్రేమ్‌కుమార్, సుబ్రమణ్యంరెడ్డి, భాస్కర్, ప్రకాష్, ఆనందన్, గోపాల్, విష్ణు, తిరుమల, లక్ష్మణన్, చిన్నపయ్యన్, సుబ్రమణ్యరాజు, ఆరుముగం, మునివేల్, అలెగ్జాండర్, లూకాస్, రమేష్, యోవాన్, దేవరాజ్, మునిరత్నం, బాలకృష్ణ, కేశవన్, ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన వేమాపురం నేతలు



మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వేమాపురం టీడీపీ నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన పత్తిపుత్తూరు వాసులు

పుత్తూరు: వడమాలపేట మండలం వేమాపురం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు వారి కుటుంబాలతో సహా మంగళవారం పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శాప్ డైరెక్టర్ యాదవేంద్రరెడ్డి, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు కిరణ్‌కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ చంద్రారెడ్డి, షణ్ముగం, చంద్రయ్య ఆధ్వర్యంలో వేమాపురానికి చెందిన టీడీపీ నాయకులు వెంకటయ్య, వెంకటపతి, కొల్లప్ప, మునస్వామి, బాలచంద్రయ్య, రవి, మధు, జనార్ధన్, రాజశేఖర్, సురేష్, మంగయ్య తదితర 25 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి అందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వెంకటయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. మంత్రి రోజా నాయకత్వంలో పనిచేయడానికి పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు.

**సొంత గూటికి చేరిన వైఎస్సార్‌సీపీ నేతలు..**

వడమాలపేట మండలం పత్తిపుత్తూరు ఆదిఆంధ్రవాడకు చెందిన 40 కుటుంబాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు మళ్లీ సొంత గూటికి చేరుకున్నారు. ఇటీవల టీడీపీ నేతలు మభ్యపెట్టి టీడీపీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీకి షాక్ అంటూ డప్పు కొట్టుకున్నారు. పచ్చ పత్రికల్లో వార్త రాగానే వీరిని పక్కన పెట్టేశారు. అప్పటికి గానీ వారికి తాము తప్పటడుగు వేశామన్న విషయం బోధపడలేదు. మాయతెరలు వీడడంతో పత్తిపుత్తూరు సర్పంచ్ తులసి రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మళ్లీ మంత్రి రోజమ్మ నివాసానికి చేరుకుని, తప్పు తెలుసుకున్నామని, ఇక ఎప్పటికీ తమను వీడమని స్పష్టం చేశారు. ఆదిఆంధ్రవాడకు చెందిన సదాశివమ్మ, రత్నమ్మ, పేరమ్మ, కృష్ణమ్మ, భారతి, రేణుకమ్మ, సావిత్రమ్మ, మునివేలు, రవి, సురేష్, తులసి, నీలావతి, ఇంద్రానమ్మ, స్వప్న, మునెమ్మ, నాగూరమ్మ, రోజమ్మ తదితర 40 కుటుంబాల వారికి మంత్రి రోజా కండువాలు కప్పి ఆహ్వానించారు.

## చంద్రబాబుకు పుట్టగతులు ఉండవు

పుత్తూరు: ముస్లిం మైనారిటీలను మోసం చేస్తే మాజీ సీఎం చంద్రబాబుకు పుట్టగతులు ఉండవని మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మాహిన్ అన్నారు. మంగళవారం ఆయన పుత్తూరులో ముస్లింలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముస్లింల 4 శాతం రిజర్వేషన్లను తీసేస్తా అనడానికి చంద్రబాబుకు హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. బీజేపీ నేతలు కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని ప్రకటించారని, దీనిపై చంద్రబాబు, పవన్ స్పందించాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబును ముస్లింలు తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే దేశద్రోహం కేసులు పెట్టించారని ఆరోపించారు. రాష్ట్రస్థాయిలో 11 మంది ముస్లింలకు పదవులు ఇచ్చిన ఘనత సీఎం జగనన్నదే అన్నారు. ముస్లింలకు అన్యాయం జరిగే ఏ నిర్ణయాన్ని తాను సమర్థించనని ప్రకటించిన జగనన్న వెంటే ముస్లిం మైనారిటీలు నడుస్తారని స్పష్టం చేశారు.

## మూడోసారి విజయాన్ని అందించండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా

- ఫ్యాన్ గుర్తుపై నొక్కండి
- సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి తెచ్చుకోండి
- మంత్రి ఆర్‌కే రోజా



ఫ్యాన్ గుర్తు, ముఖ్యమంత్రి జగన్ చిత్రపటాలు ఉన్న చీరలతో మహిళలు

నగరి: మండలంలోని మాంగాడులో మంత్రి ఆర్‌కే రోజా మంగళవారం ఎన్నికల ప్రచారానికి విచ్చేయగా స్థానిక ప్రజలు ఆమెపై అభిమానాన్ని మెండుగా కురిపించారు. మంగళవారం సాయంత్రం మాంగాడు, వేలావడి ఎస్టీకాలనీ, ఎం.కొత్తూరు గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గడప గడపకు వెళ్లి ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. తమ ఇంటి ఆడబిడ్డలా మహిళలు ఆమెకు అడుగడుగునా నీరాజనం పలికారు. అవ్వతాతలు ఆప్యాయతను కురిపిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు. ఫ్యాన్ గుర్తు, ముఖ్యమంత్రి చిత్రపటాలు ఉన్న చీరలు కట్టుకువచ్చిన మహిళలు ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను చూపించి అందులోనివి నెరవేర్చామని చెప్పే సత్తా, జరిగిన అభివృద్ధిని ప్రజలకు చూపి ఓటు అడిగే సత్తా ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. టీడీపీ వారు తమ పాలనలో జరిగిన అభివృద్ధి ఇదీ అని చెప్పి ఓటు అడిగే ధైర్యం లేదన్నారు. అందుకే అసత్య ఆరోపణలు, కనికట్టు మేనిఫెస్టోలతో ప్రజలను మభ్యపెట్టేందుకు చంద్రబాబు చూస్తున్నారని ఆరోపించారు. మాంగాడు గ్రామంలోని పాఠశాలను రూ.18.73 లక్షల నిధులతో ఆధునీకరించడం జరిగిందన్నారు. 11 మందికి నేతన్న నేస్తం ఇవ్వడం జరిగిందన్నారు. సచివాలయం, ఆర్బీకే కేంద్రాలు నిర్మించడం జరిగిందన్నారు. సచివాలయ పరిధిలో 830 మందికి రూ.16.44 కోట్ల మేర సంక్షేమం అందిందన్నారు. 120 మందికి ఇంటిపట్టాలు, ఇళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. వరద సమయంలో దారిలేక మూసుకుపోయిన సమయంలో ఎస్టీకాలనీలోని బాధితులను ఆదుకున్నామని తెలిపారు. మళ్లీ ఇలాంటి సమస్య రాకుండా రోడ్డు వేసే పనులు ప్రారంభించామని తెలిపారు. ఇలాంటి సంక్షేమ పాలన కొనసాగాలంటే ఓటుతో ఆశీర్వదించాలన్నారు. 13వ తేదీన ఎన్నికల బూత్‌లో ఓటింగ్ మిషన్‌లో మూడో వరుసలోని ఫ్యాన్ గుర్తుపై నొక్కి మూడోసారి విజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు డిల్లీ, కన్నియప్ప, సర్పంచ్‌లు నరసింహులు, రవికుమార్, చంద్రకళ, మండల కన్వీనర్ సుదర్శనం నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరి, నాయకులు జగదీష్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సురేష్, దామునాయుడు, నాగయ్య నాయుడు, గోవిందనాయుడు, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం



కలికిరివాండ్లవూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దయాసాగర రెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కృపాలక్ష్మిని భారీ మెజారిటీతో గంగాధర నెల్లూరు ఎమ్మెల్యేగా గెలిపిద్దామని రాష్ట్రప్రభుత్వం సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గం పరిశీలకులు మహాసముద్రం దయాసాగరరెడ్డి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు యశోదారెడ్డి మంగళవారం పెనుమూరు మండలం లక్కలపూడివాండ్లవూరు, చిన్నమరెడ్డికండ్రిగ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అలాంటి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుంటే ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కూటమి పార్టీలు ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు మోసపోకూడదని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవిందరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర రెడ్డి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు యశోదారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, మండల యువత అధ్యక్షుడు లోకేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, సర్పంచ్‌లు సులోచన, దూది వెంకటేశులు, జయచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా యువత కార్యదర్శి గిరిధర్‌రెడ్డి, పులికల్లు బాలాజి రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, దేవరాజులురెడ్డి, గంధం ముని, రాజారెడ్డి, పట్టాభిరెడ్డి, నారాయణ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దాము, ఉపాధ్యక్షుడు మురళి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మేలు చేశామని భావిస్తేనే ఆదరించండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

వెదురుకుప్పం: అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతీ గడపలో సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని మండల కన్వీనర్ పద్మనాభ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మారేపల్లి, మారేపల్లి కాలనీ, ఎల్లారెడ్డి, పెరుమాళ్లపల్లి, చవనపల్లి, గొడుగుచింత, సోమేంద్రపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు మంగళ హారతులు పట్టి పూలవర్షం కురిపించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం చేసిన సంక్షేమం గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను ఓడించేందుకు రాబందులన్నీ ఒక్కటయ్యాయని అన్నారు.

**సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగిద్దాం..**

జెడ్పీటీసీ సుకుమార్ మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వం కావాలంటే రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర కార్యదర్శి ధనుంజయరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, మాజీ ఎంపీపీలు అరుణ, పురుషోత్తం, ఎంపీటీసీ సభ్యులు చిన్నబ్బ, భాస్కర్, తోకల మురళిరెడ్డి, గుణశేఖర్, కో-ఆప్షన్ సభ్యులు వెంకటేష్, సర్పంచులు బి.పుష్ప, గోవిందయ్య, నాయకులు రోశిరెడ్డి, మునిరత్నంరెడ్డి, పెద్దిరెడ్డి, రామచంద్రరెడ్డి, చిన్నబ్బరెడ్డి, శివాజీ, భీమశంకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, గణపతిరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, పురంధర్‌రెడ్డి, నాగరాజు, రామ్మూర్తి, గోవిందరెడ్డి, జగదీష్‌రెడ్డి, చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మేనిఫెస్టో అబద్ధాల పుట్ట



సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందిస్తున్న సెల్వమణి

నగరి: టీడీపీ మేనిఫెస్టో నమ్మితే భస్మాసుర హస్తం తలపై పెట్టుకున్నట్లే అని మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌కే సెల్వమణి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 24, 25వ వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ పర్యటించి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న జగనన్న నిబద్ధత మేనిఫెస్టో రూపంలో ఉందన్నారు. ఎన్నికల్లో ప్రజలను ఎలాగైనా మభ్యపెట్టి గెలవాలన్న తపన టీడీపీ మేనిఫెస్టోలో కనిపిస్తోందన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ చేయాలంటూ నాలుగు రాష్ట్రాల బడ్జెట్ కావాలన్నారు. అప్రమత్తంగా లేకుండా చిక్కుల్లో పడతారని ప్రజలకు వివరించారు. ప్రజల కోసం పని చేసే నాయకులను గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్రానికి జగన్, నగరికి ఆర్కేరోజా అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మంత్రి రోజాకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, కౌన్సిలర్లు బీడీ భాస్కర్, జ్యోతి, దయానిధి, ఇంద్రయ్య, అమర్, నాయకులు అయ్యప్ప, అమానుల్లా, కృష్ణమూర్తి, తులసి రెడ్డి, సేడు తదితరులు పాల్గొన్నారు.